మద్దిరాల కేజీబీవీలో అధికారుల విచారణ

మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థినులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఈఓ శ్రవణ్‌కుమార్, జీసీడీఓ పూలన్

మద్దిరాల, సెప్టెంబర్ 14 : మండల కేంద్రంలోని కేజీబీవీలో సిబ్బంది వేధింపులు తాళలేక 6వ తరగతి విద్యార్థిని బీసు గీతిక ఈనెల 13 పాఠశాల భవనం పైనుంచి దూకి ఆత్మహత్యయత్నం చేసిన ఘటనపై ఇన్‌చార్జి డీఈఓ శ్రవణ్‌కుమార్, జీసీడీఓ పూలన్, తాసీల్దార్ అమీన్‌సింగ్ శనివారం విచారణ చేపట్టారు. పాఠశాలలో జరుగుతున్న పరిణామాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆత్మహత్యయత్నం చేయడానికి విద్యార్థిని చెప్పిన కారణాలపై ఆరా తీసి నివేదిక తయారు చేశారు. పాఠశాల ప్రత్యేకాధికారి తేజశ్రీ, ఏఎన్‌ఎం వెంకటమ్మకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందిజేస్తామని పేర్కొన్నారు.

కేజీబీవీ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

విద్యార్థిని గీతికను పరామర్శిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 14 : మద్దిరాల కేజీబీవీలో 6వ తరగతి చదువుతున్న గీతిక ఆత్మహత్యాయత్నానికి కారకులైన ఏఎన్‌ఎం వెంకటమ్మ, ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ డిమాండ్ చేశారు. స్థానిక జనరల్ దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థినిని శనివారం ఆయన పరామర్శించి మాట్లాడారు. కొన్ని రోజులుగా విద్యార్థిని గీతికను ఏఎన్‌ఎం టార్గెట్ చేసి వేధిస్తున్నట్లు తెలిసిందన్నారు. మెడిసిన్ ఇవ్వకుండా ఏఎన్‌ఎం చెంపలపై కొట్టినట్లు తెలిపారు. నల్లా వద్ద కాలు జారి పడిందని తప్పుడు సమాచారం ఇచ్చి తప్పించుకునే ప్రయత్నం చేసిన ఏఎన్‌ఎం, ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బానోతు వినోద్, అక్కినపల్లి వినయ్, సుమన్, మురళి, సుమల పాల్గొన్నారు.

కృత్రిమ పశు గర్భ ధారణను వినియోగించుకోవాలి

కోదాడ రూరల్, సెప్టెంబర్ 14 : రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా పశు వైద్యశాలలో ఉచిత కృతిమ గర్భధారణ సేవలను పాడి రైతులు వినియోగించుకోవాలని పట్టణ ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య అన్నారు. పట్టణ పశు వైద్యశాలలో శనివారం గర్భధారణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఈ పథకం రెండో విడుతలో భాగంగా 113 జిల్లాల్లో ప్రారంభమైందన్నారు. మన జిల్లాలో 100 గ్రామాల్లో 50వేల పశువులకు అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. పశువులు ఎదకు వచ్చినప్పుడు సమీప పశు వైద్యశాలకు సమాచారం అందిస్తే సిబ్బంది కృత్రిమ గర్భధారణ చేస్తారని తెలిపారు.

పాఠశాలలో టాయిలెట్స్ ధ్వంసం

మరుగుదొడ్డిలో విరిగిపోయిన నల్లాలు

ధ్వంసమైన మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చివ్వెంల, సెప్టెంబర్ 14 : మండలంలోని బండమీది చందుపట్లలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లను ధ్వంసం చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీఎస్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పనులు దాదాపుగా పూర్తి కావస్తున్నాయి. త్వరలో ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తేనున్న క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు వాటిని పూర్తిగా ధ్వంసం చేశారు. విద్యార్థుల అవసరార్థం నిర్మిస్తున్న మూత్రశాలలు, మరుగుదొడ్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి : బీఆర్‌ఎస్

నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుద్దేటి చినవెంకన్న కోరారు. శనివారం ఆయన ధ్వంసమైన మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట తెలంగాణ యువజన సంఘం మండలాధ్యక్షుడు చెరుకు నగేశ్, నాయకులు అనంతుల ఆంజనేయులు, ఆనంద్, ముక్కంటి, శ్రీనివాస్, మల్లేశ్ పాల్గొన్నారు.

డాక్టర్లకు మద్దతివ్వాలని ఉచిత వైద్యం : డాక్టర్ నరేశ్

సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నరేశ్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 14 : కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై లైంగిక దాడి, హత్య జరిగిన నేపథ్యంలో డాక్టర్లపై జరుగుతున్న దాడులకు ప్రజల నుంచి మద్దతును కోరుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ మామిడి నరేశ్ అన్నారు. వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం స్థానిక మినీ ట్యాంక్‌బండ్‌పై అభయ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సీపీఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ పి.అజయ్, పృథ్వి, కల్యాణ్, బయ్య దయాకర్, నాగరాజు, రవి, బాబి, సుల్తాన్, చైతన్య ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఒరిజినల్ కార్డ్స్ పోయినవి
నక్క మహేష్, S/o. శ్రీనివాస్, R/o. కలాల్‌వాడ, మిర్యాలగూడ, నాకు సంబంధించిన ఒరిజినల్ ఇండియన్ నావి లిక్వర్ కార్డ్ మరియు పాన్ కార్డు నెం. IEIM4612G గల కార్డు హైద్రాబాద్ నుండి మిర్యాలగూడకు బస్సులో ప్రయాణిస్తుండగా మిర్యాలగూడ బస్టాండ్‌లో పోయినది. దొరికినవారు సంప్రదించగలరు.
సంప్ర॥ 6304591220, 6303454006

KIDNY STONES
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

HOUSE FOR SALE
★ 4BHK Duplex Villa 2200 Sft. in 300 Yds. in Doctors Cly., Behind White House, S/F, Just 10 Min. Walk to Metro, Malls. Rs. 3.50 Cr. 7671062499.
NT-326244

PLOT FOR SALE
★ అబ్దుల్లాపూర్‌మెట్, లస్కర్‌గూడ, ఫిలింసిటీకి ప్రక్కన 100, 200 గజాల ప్లాట్ అమ్మబడును (నో బ్రోకర్స్). ఆసక్తిగలవారు సం॥ 9390189907.
NT-332596

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

ట్రాక్టర్ ట్రాలీ దొంగల అరెస్టు

- రూ.22,92,000 విలువ చేసే 19 ట్రాలీలు, స్వరాజ్ ట్రాక్టర్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 14 : ట్రాక్టర్ ట్రాలీల దొంగతనం కేసులో నలుగురు నిందితులను పట్టుకొని రూ. 22,92,000 విలువ చేసే 19 ట్రాలీలు, ఒక బైక్, ఒక స్వరాజ్ ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 13న మద్దిరాల క్రాస్‌రోడ్డు వద్ద ఎస్‌ఐ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేస్తుండగా నల్లగొండ జిల్లా హాలీయా మండలం మారేపల్లి గ్రామానికి చెందిన సంపంగి మహేశ్, నకిరేకల్‌కు చెందిన సంపంగి సత్యం, నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెర్ల గౌరారానికి చెందిన ఓర్సు వెంకన్న, నల్లగొండ జిల్లా అనుముల మండలం మారేపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట్ల మహేశ్ కుంటపల్లి నుంచి బైక్‌పై ఇద్దరు, స్వరాజ్ ట్రాక్టర్‌పై ఇద్దరు వస్తుండగా పోలీసులు ఆపి విచారించారు. వీరు నలుగురు 2023 అక్టోబర్‌లో పోలుమల్ల గ్రామం నుంచి చిల్పకుంట్ల గ్రామానికి వెళ్లే మార్గంలోని పొలాల్లోని షెడ్లలో ఉంచిన 2 ట్రాక్టర్ ట్రాలీలను దొంగతనం చేసినట్లు అంగీకరించారు. లోతుగా విచారణ చేయగా మునగాల, పెన్‌పహాడ్, మిర్యాలగూడెం రూరల్, నాగారం, మద్దిరాల, గుర్రంపోడు, నూతనకల్, మోతె, గరిడేపల్లి, శాలిగౌరారం, సూర్యాపేట రూరల్, కేతేపల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో మొత్తం 18 ట్రాక్టర్ ట్రాలీ చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తెలిసింది. సూర్యాపేట జిల్లాలో 11 దొంగతనాలు, నల్లగొండ జిల్లాలో 7 దొంగతనాలకు పాల్పడినట్లు వివరించారు. నిందితులు గ్రామాల్లో రెక్కీ నిర్వహించి పొలాల వద్ద, రోడ్ల పక్కన రైతులు ఆపిన ట్రాక్టర్ నుంచి ట్రాలీలను దొంగిలించి తక్కువ ధరకు ఇతర ప్రదేశాల్లో రైతులకు అమ్ముతుంటారని గుర్తించినట్లు తెలిపారు. కేసును చేధించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, తుంగతుర్తి సీఐ శ్రీను, సీసీఎస్ ఎస్‌ఐ శ్రీకాంత్, మద్దిరాల ఎస్‌ఐ వీరన్న, పర్యవేక్షణ చేసిన డీఎస్పీ రవి, సీసీఎస్ సిబ్బంది వెంకన్న, శ్రీనివాస్, గురుస్వామి, మల్లేశ్, ఆనంద్, శివ, సతీశ్, ప్రభాకర్‌ను అభినందించి రివార్డు అందించారు. ఈ సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి సిబ్బంది ఉన్నారు.

కోదాడ పెద్ద చెరువు ఎస్పీ పరిశీలన

కోదాడ రూరల్ : పట్టణ పెద్ద చెరువును ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఆయన వెంట డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి, ఆర్డీఓ సూర్యానారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి ఉన్నారు.

హిందీ దివస్

హుజూర్‌నగర్‌లో హిందీ అక్షరాల ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 14 : పట్టణంలోని మైనార్టీ పాఠశాలలో శనివారం హిందీ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థులు హిందీ ఆకారంలో కూర్చొని అలరించారు. ప్రభుత్వం తరుపున విద్యార్థులకు బ్యాగులు, స్టేషనరీ అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెహనాబేగం, హిందీ టీచర్ సాబేర పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : పట్టణ జడ్పీహెచ్‌ఎస్‌లో జాతీయ హిందీ దివస్‌ను జరిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందీకి దేశ భాషల్లో ప్రత్యేక స్థానం : కృష్ణయ్య

తుంగతుర్తి : మండల కేంద్రంలోని విద్యాభారతి ఇంగ్లీశ్ మీడియం పాఠశాలలో హిందీ దివస్ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చేపూరి కృష్ణయ్య, ప్రిన్సిపాల్ పి.మల్లయ్య, డైరెక్టర్ ఎండి.నజీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రంథాలతో జిల్లా సమగ్ర స్వరూపం : శివారెడ్డి

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 14 : తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో తెలంగాణలో 33జిల్లాల సమగ్ర స్వరూప సంపుటిలను ఆవిష్కరిస్తున్నామని ఆ సంఘం అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. స్థానిక సుధాబ్యాంకు సమావేశ మందిరంలో శనివారం సూర్యాపేట జిల్లా సమగ్ర స్వరూప గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఇప్పటి వరకు 19 సంపుటులు ఆవిష్కరించామని వీటి ద్వారా మొత్తంగా తెలంగాణ గురించి తెలుస్తుందన్నారు. మూడేండ్ల కిందట ఈ ఆలోచన చేసి 33జిల్లాల సమగ్ర స్వరూప గ్రంథాలను చిత్రించే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు చెందిన వారు 40 మంది ఈ గ్రంథానికి వ్యాసాలు రాసినట్లు తెలిపారు. ఇందు కోసం కోర్‌కమిటీని ఏర్పాటు చేశామని, అన్ని సంపుటులు పూర్తయితే మొత్తంగా తెలంగాణ అవగతమవుతుందన్నారు. కార్యక్రమంలో గ్రంథ కమిటీ కన్వీనర్ పెద్దిరెడ్డి గణేశ్, సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి జూరు చెన్నయ్య, సభ్యులు సిల్మానాయక్, రింగు రామ్మూర్తి, రచయితలు కేవీఎల్, దామరాజు సూర్యకుమార్, సిల్వర్ లింగమూర్తి, సాగర్ల సత్తయ్య, పెరుమాళ్ల ఆనంద్ పాల్గొన్నారు.

మైనార్టీ పాఠశాలలో విచారణ

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 14 : పట్టణ మైనార్టీ పాఠశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నియమాకంలో అక్రమాలు జరిగాయని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో మైనార్టీ గురుకుల జిల్లా కార్యదర్శి కె.జగదీశ్వర్‌రెడ్డి శనివారం విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. అనంతరం పాఠశాలలో వంటలను భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సురేశ్, ప్రిన్సిపాల్ రెహనా బేగం పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల పాఠశాలలో జిల్లా కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి

మిట్స్‌లో ఇంజినీర్స్ డే

చిలుకూరు, సెప్టెంబర్ 4 : మండల పరిధిలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీర్స్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు సౌకర్యాలు కల్పించామని వాటిని ఉపయోగించుకొని రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మధిర గౌతమ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా మహేశ్వర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, హెచ్ఓడీలు పాల్గొన్నారు.

కొమురయ్యకు నివాళి

గరిడేపల్లి, సెప్టెంబర్ 14 : సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకుడు వల్లపుదాసు కొమురయ్య మృతికి ఆపార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకరావు శనివారం నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు నవీన్, నాగేశ్వర్‌రావు, పెద్ద సాంబయ్య, లక్ష్మయ్య, శ్రీను, సతీశ్, లచ్చయ్య, సంతోష, రేణుక, మల్లమ్మ, అంజయ్య ఉన్నారు.

నేడు మంత్రి ఉత్తమ్ పర్యటన

కోదాడ/మఠంపల్లి, సెప్టెంబర్ 14 : కోదాడ, హుజూర్‌నగర్ నియోజవకర్గాల్లో ఆదివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించనున్నారు. నడిగూడెం మండలం కాగితరామచంద్రాపురం పరిధిలో సాగర్ కాల్వకు గండి పడిన ప్రదేశంలో మరమ్మతుల పనులను పరిశీలించనున్నారు. అనంతరం కోదాడ మండలంలోని రెడ్లకుంట మేజర్ గండి పనులు, హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని కరక్కాయలగూడెం పరిధిలోని ముక్త్యాల మేజర్ కాల్వ పనులను పరిశీలించనున్నారు. మధ్యాహ్నం మఠంపల్లి మండలం చౌటపల్లి చెరువు మరమ్మతులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షించనున్నారు.

ఎడమ కాల్వ గండిని పూడ్చాలి : బీఆర్‌ఎస్

గరిడేపల్లి, సెప్టెంబర్ 14 : సాగర్ ఎడమ కాల్వకు పడిన గండిని వెంటనే పూడ్చి పంట పొలాలకు నీరందించాలని బీఆర్‌ఎస్ నాయకుడు మాశెట్టి శ్రీహరి శనివారం ఒక ప్రకటనలో కోరారు. సాగు నీరు లేక ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు చేపట్టి గండి పూడ్చాలని కోరారు.

పంటలు ఎండిపోతున్నాయి : సీపీఐ

అనంతగిరి, సెప్టెంబర్ 14 : ఎడమ కాల్వ గండి పూడ్చకపోవడంతో మండలంలోని పంటలు ఎండిపోతున్నాయని, గండి పూడ్చి పంటలకు నీరు విడుదల చేయాలని సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని శాంతినగర్‌లో శనివారం ఆయన మాట్లాడారు.

పంటలను కాపాడాలి

నడిగూడెం, సెప్టెంబర్ 14 : మండలంలోని కాగితరామచంద్రాపురం వద్ద సాగర్ కాల్వకు పడిన గండిని పూడ్చి సాగు నీరందించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గండి పూడ్చివేత పనులు మొదలు పెట్టేంత వరకు నడిగూడెం మండల కేంద్రంలో నిరవధిక నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు.

నిమజ్జనాలు.. అన్నదానాలు

మేళ్లచెర్వులో నిమజ్జనానికి తరలుతున్న గణపతి

నేరేడుచర్ల : అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 14 : మండల వ్యాప్తంగా పలు చోట్ల శనివారం గణేశ్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. మేళతాళాలు, కోలాటాల నడుమ వినాయకుడిని కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

- నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని అంజలీ ఇంగ్లీశ్ మీడియం పాఠశాలలో గణేశ్ శోభయాత్రను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అదే విధంగా నేరేడుచర్ల పట్టణంలోని రాఘవేంద్ర కాలని, ఎస్‌ఆర్‌కే అపార్ట్‌మెంట్‌లో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహం వద్ద అన్నదానం చేశారు. మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, ఎస్‌ఐ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

- గరిడేపల్లి : మండల పరిధిలోని కొత్త అప్పన్నపేట గ్రామంలో రామాలయం గుడి వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం వద్ద అన్నదానాన్ని ఎస్‌ఐ చలికంటి నరేశ్ ప్రారంభించారు.
- కోదాడటౌన్ : పట్టణంలోని విజయ గణపతి ఆలయంలో గణేశ్ నవరాత్రోవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల ప్రారంభించారు. 25 కేజీల లడ్డూను కృతిక్ అనే భక్తుడు లక్కీడ్రా ద్వారా గెలుపొందారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు 17వ వార్డులో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహం వద్ద అన్నదానాన్ని డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు ప్రారంభించారు. కార్యక్రమంలో బత్తినేని హనుమంతరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.
- మునగాల : మండల కేంద్రంలో వాసవీ క్లబ్ అధ్వర్యంలో గణేశ్ విగ్రహం వద్ద అన్నదానం చేశారు.
- బొడ్రాయిబజార్ : జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో కోడి శివ, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, 24వ వార్డులో అన్నమయ్య రాము, 21వ వార్డులో కౌన్సిలర్ పొలగాని కవితబాలుగౌడ్, వ్యవసాయ మార్కెట్‌లో మాడ్గుల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.
- తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని జాంబవంత యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం వద్ద విగ్రహ దాత దుగ్యాల పవన్ కుమార్ రావు ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వినాయకుడి విగ్రహం వద్ద అన్నదానం చేశారు.
- అర్వపల్లి : మండల కేంద్రంలోని గోపాలపురంలో గణేశ్ నిమజ్జనం చేశారు. కొమ్మాలలో శ్రీరామ యూత్ అధ్వర్యంలో అన్నదానం చేశారు. మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్, నాగరాజు, నవీన్ పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూతనివ్వాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల

కోదాడ రూరల్ : కోమరబండలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు రామారావు

కోదాడ రూరల్ : దుకాణాల వద్ద విరాళాలు సేకరిస్తున్న కోదాడ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కోదాడటౌన్, సెప్టెంబర్ 14 : వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, ఎర్నేని బాబు, వంటిపులి వెంకటేశ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని 29వ వార్డులో వరద బాధితులకు కౌన్సిలర్ వంటిపులి రమాశ్రీనివాస్ బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేయగా గడప గడపకు తిరిగి అందజేశారు. బాబు, నాగుల్, మురళి, పైడిమర్రి వెంకటేశ్వర్లు, పాల్, మల్లయ్య, మున్సిపల్ వార్డు ఇన్‌చార్జి జానీమియా, ఆర్పీ స్వప్న పాల్గొన్నారు.

వరద బాధితులకు అన్నదానం

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామంలో సోమగాని బ్రదర్స్, కొండ రాఘవయ్య ఆధ్వర్యంలో శనివారం వరద బాధితులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సోమగాని పెద్ద బక్కయ్య, సోమగాని చిన్న బక్కయ్య, గురులింగం, ఈశ్వర్, ఎర్రయ్య, విష్ణుగౌడ్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

కోదాడ రూరల్ : పట్టణ పరిధిలోని కొమరబండలో వరద బాధితులకు బీఆర్‌ఎస్ నాయకుడు మామిడి రామారావు బియ్యం, సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ మామిడి పద్మావతి, చెరువు సంఘం డైరెక్టర్లు బత్తుల కృష్ణ, వీరబాబు

విరాళాల సేకరణ

పట్టణ జడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు వరద బాధితుల సహాయార్థం శనివారం పట్టణంలో విరాళాలు సేకరించారు. హెచ్‌ఎం, మండల విద్యాధికారి సలీం షరీఫ్ పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని తొగర్రాయి, కూచిపూడి, అనంతగిరి మండలం కృష్ణాపురం, గోండ్రియాల వరద బాధితులకు ఏయూ స్మాల్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ చేశారు. సిబ్బంది నవీన్, శివ, రామకృష్ణ, శ్రీను, ఉదయ్ పాల్గొన్నారు.

వైభవంగా నృసింహుడి కల్యాణం

గరుఢ వాహనంపై స్వామి వారి ఊరేగింపు

మఠంపల్లి, సెప్టెంబర్ 14 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నృసింహుడి నిత్యకల్యాణం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పురవీధుల్లో గరుఢ వాహనంపై స్వామి వారిని ఊరేగించారు.

ముగింపు సభను జయప్రదం చేయాలి : సీపీఐ

కోదాడ రూరల్ : అమరులకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 14 : ఈనెల 21న హైదరాబాద్‌లో జరుగనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. స్థానిక విలేకరులతో శనివారం ఆయన మాట్లాడుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అమరవీరుల స్మరించుకొని ముగింపు సభను ఈనెల 21న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం : వెంకటేశ్వర్‌రావు

కోదాడ రూరల్ : తెలంగాణ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. పట్టణ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు శనివారం నివాళులర్పించి మాట్లాడారు.

17న వారోత్సవాలను విజయవంతం చేయాలి : సీపీఎం

గరిడేపల్లి, సెప్టెంబర్ 14 : తెలంగాణ పోరాట యోధుల వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ కోరారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో సీపీఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల నాయకులు మట్టయ్య, వెంకటప్పయ్య, సైదులు, రాములు తదితరులున్నారు.

ఏచూరి మరణం ఉద్యమాలకు తీరని లోటు : సీపీఎం

చింతలపాలెం, సెప్టెంబర్ 14 : సీతారాం ఏచూరి మరణం ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటు అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం సీతారాం చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కందుల సుందర మౌళేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

నడిగూడెం : పుస్తకాలు అందిస్తున్న ఎన్‌ఆర్‌ఐ కరుణాకర్

నడిగూడెం, సెప్టెంబర్ 14 : మండలంలోని రామాపురం జడ్పీహెచ్‌ఎస్‌లో ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌ఐ వెలిగేటి కరుణాకర్ సహకారంతో విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉపేందర్, ఉపాధ్యాయులు గరిడేపల్లి రామదాసు, వెలిగేటి సుధాకర్, రేపాకుల రాంబాబు, చిత్తలూరి వీరబ్రహ్మం, శ్రీనివాస్, రమేశ్, ఎండీ జానీబేగం పాల్గొన్నారు.

రాయన్‌గూడెంలో..

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 14 : మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రాయన్‌గూడెం ప్రభుత్వ పాఠశాలలో శనివారం కేక్ కట్ చేసి విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెల్మగిరి వెంకటేశంవినోద, నాయకులు ఎలగబోయిన మధు, రాంరెడ్డి, వీరయ్యగౌడ్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా సాయి ఈశ్వరి

నడిగూడెం, సెప్టెంబర్ 14 : మండల పరిధిలోని కరివిరాల మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్‌గా సాయి ఈశ్వరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె మునగాల నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన షరీఫ్ బదిలీపై మునగాలకు వెళ్లారు.

పోషణ్ మహోత్సవం

అర్వపల్లి, సెప్టెంబర్ 14 : మండల పరిధిలోని కోమటిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. శ్రిత, స్రవంతి, ఊర్మిళ, శ్రీనివాస్, శోభ, శివరంజని పాల్గొన్నారు.

కోమటిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మహోత్సవంలో పాల్గొన్న మహిళలు